కాకతీయ విశ్వవిద్యాలయం
KAKATIYA UNIVERSITY
Warangal - 506009, Telangana, India.
Accredited with 'A' Grade by NAAC

## BEYOND THE CAMPUS ENVIRONMENT PROTECTION ACTIVITIES

# భక్తులకు స్వచ్ఛంద సేవలు

- జాతరలో నాలుగు రోజులుగా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు
- క్యూలైన్లు, ఇతరత్రా ప్రాంతాల్లో చేదోడువాదోడు


విద్యార్థులతో మాట్లాడుతున్న రామకృష్ణ

**మంగపేట:** మేడారం జాతరలో కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛందంగా భక్తులకు సేవలు అందించారు. జాతర ప్రారంభం నుంచి 500 మంది వలంటీర్లు 20 మంది ప్రోగ్రాం ఆఫీసర్ల పర్యవేక్షణలో బృందాలుగా ఏర్పడి విధుల్లో పాల్గొన్నారు. వనదేవల గద్దెల వద్ద, జంపన్నవాగుతో పాటు ఆర్టీసీ బస్టాండ్‌లో భక్తుల క్యూలైన్ల వద్ద సేవలు అందించారు. అమ్మవార్లను దర్శించుకునేందుకు క్యూలో ఉన్న భక్తులకు తాగునీరు అందించారు. మిస్సింగ్ సెంటర్ల నిర్వాహకులకు, హెల్త్ సెంటర్లు, ఆసుపత్రిలో ఉద్యోగులుకు చేదోడువాదోడుగా నిలిచారు. జాతర ప్రారంభం నుంచి విశిష్ట సేవలు అందించిన విద్యార్థులను జాతర ముగింపు సందర్భంగా మేడారం ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్ఎస్ఎస్ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ, అసిస్టెంటు డైరెక్టర్ ఉపిన్

### 1998 నుంచి మేడారంలో..



పదేళ్ల క్రితం నుంచి జాతరలో భక్తులకు సేవలు అందిస్తున్నాం. 1998 నుంచి 50 మందితో సేవలు అందిస్తూ 600 మంది వరకు ప్రతీ జాతరకు వలంటీర్లుగా సేవలు అందిస్తున్నాం.

**- ఎస్.జ్యోతి, ఎన్ఎస్ఎస్ కేయూ కోఆర్డినేటర్**

### వనదేవతల ఆశీర్వాదం



మేడారం మహాజాతరకు తరలివచ్చే భక్తులకు సేవలు అందించడం వననదేవతల ఆశీర్వాదంగా భావిస్తున్నా. ఎక్కడి ఎక్కడి నుంచో వచ్చే భక్తులకు తనవంతు సేవలు అందించడంలో ఎంతో అనుభూతి కలిగింది.

**- హెచ్.భగత్, ఎన్ఎస్ఎస్ వలంటీర్**

సాక్షి Sun, 09 February 2020
https://epaper.sakshi.com/c/48825249

## STUDENTS PARTICIPATION IN MEDARAM JATARA





కాకతీయ విశ్వవిద్యాలయం

# KAKATIYA UNIVERSITY

Warangal - 506009, Telangana, India.

*Accredited with 'A' Grade by NAAC*



**NSS VOLUNTEERS PARTICIPATED IN AWARENESS CAMPAIGN ON CLEAN AND GREEN ORGANIZED AT TSRTC HANAMKONDA BUS STAND PREMISES**




**NSS Volunteers Participation in Jal Shakti Abhiyan**

కాకతీయ విశ్వవిద్యాలయం
# KAKATIYA UNIVERSITY
Warangal - 506009, Telangana, India.
*Accredited with 'A' Grade by NAAC*

## కోటలో పర్యటన్ పర్వ్ విజయవంతం

- సందడిగా హెరిటేజ్ వాక్
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- వాక్‌ను ప్రారంభించిన డీడీ జగన్



**ఖిలావరంగల్, అక్టోబర్ 24:** చారిత్రక, పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించేందుకు కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన పర్యటన్ పర్వ్ మంగళవారం కోటలో విజయవంతంగా ముగిసింది. జిల్లా పర్యాటక శాఖ, పౌరసంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మెట్టు దర్వాజ వద్ద పౌరసంబంధాల శాఖ డీడీ జగన్, కార్పొరేటర్ బైరబోయిన దామోదర్‌యాదవ్ జెండా ఊపి హెరిటేజ్ వాక్‌ను ప్రారంభించారు. ఈ హెరిటేజ్ వాక్ రాతికోట పశ్చిమ సింహద్వారం, ఖుష్‌మహల్, శృంగారం బావి మీదుగా కీర్తి తోరణాల వరకు కోలాహలంగా కొనసాగింది. విద్యార్థులు డప్పుచప్పుళ్లతో ర్యాలీ నిర్వహిస్తూ చారిత్రక కట్టడాలను పరిరక్షించాలంటూ ప్లకార్డుల ద్వారా నినదించారు. ఈ సందర్భంగా టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ సూర్యకిరణ్ చారిత్రక సంపదతోపాటు పర్యటన్ పర్వ్‌పై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా డీడీ జగన్ మాట్లాడుతూ హెరిటేజ్ వాక్ ద్వారా మన చారిత్రక ప్రాంతాలను సందర్శించాలనే తపన ప్రజలందరికీ కలుగుతుందన్నారు. కేంద్ర పురావస్తు శాఖ జిల్లా అధికారి మల్లేశం మాట్లాడుతూ చారిత్రక కట్డాలు నిత్యం శుభ్రమైన వాతావరణంలో ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.



### ఆకట్టుకున్న కళాజాత

కీర్తి తోరణాల మధ్య ఏర్పాటు చేసి కళాజాత పలువురిని అలరింపజేశాయి. సాంస్కృతిక సారథి నిర్వహించిన జానపద పాటలు ఎంతోగానో ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో ఏబీహెచ్, ప్రభుత్వ బాలికోన్నత స్కూళ్ల ప్రాధానోపాధ్యాయులు డాక్టర్ వెంకట్రాంరెడ్డి, రాంజీ, టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి, ఏఎస్ఐ కోట ఇన్‌చార్జి కొత్తపెల్లి శ్రీకాంత్, టీఎస్‌టీడీసీ కోట ఇన్‌చార్జి గంధం రంజిత్‌కుమార్, ఏకశిల వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక కమిటీ బాధ్యులు నాయిని అనిల్, పెండం సాంబయ్య, కొత్త కుమారస్వామి, టూరిజం ప్రమోషన్ ఆఫీసర్లు వంశీ, లోకేశ్వర్, గైడ్ రవియాదవ్, జూడో రాష్ట్ర కార్యదర్శి కైలాస్‌యాదవ్, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్లు శ్రీనివాస్, జ్యోతి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌తోపాటు సేవాటూరిజం కల్చరల్ సొసైటీ, యువ భారత్, నవ భారత్ యూత్ అసోసియేషన్, శివనగర్, ఓసిటీ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్ఐటీ క్లబ్ వలంటీర్స్, బల్దియా పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.








కోటలో హెరిటేజ్ వాక్






ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో డీడీ జగన్

Filename: 5
Directory: E:\SSR Final 09-12-2022 06.30\Covering letters - Page - 1 pdf
Template:
C:\Users\DELL\AppData\Roaming\Microsoft\Templates\Normal.dot
m
Title:
Subject:
Author: Windows User
Keywords:
Comments:
Creation Date: 10-12-2022 14:50:00
Change Number: 4
Last Saved On: 10-12-2022 15:09:00
Last Saved By: Windows User
Total Editing Time: 17 Minutes
Last Printed On: 10-12-2022 15:09:00
As of Last Complete Printing
Number of Pages: 3
Number of Words: 42 (approx.)
Number of Characters: 240 (approx.)